

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : నల్గొండ నగర పాలక సంస్థ నూతన మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ,డిప్యూటీ మేయర్ ఆశ్రఫ్ అలీ మహమ్మద్‌లు బుధవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్‌ను జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మేయర్ డిప్యూటీ మేయర్‌లకు శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్‌పిటిసి, గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ఉన్నారు.


# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 19 ఫిబ్రవరి , 2026 | పేజీలు : 05


# విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** విద్యార్థులను డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్‌లు గా తీర్చిదిద్దాలని రాష్ట్ర రోడ్లు భవనాల,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యాపకులకు సూచించారు.అవసరమైతే ప్రతి రోజూ అదనంగా రెండు గంటలు అదనపు క్లాసులు తీసుకుని విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లం దని అన్నారు. బుధవారం నల్లగొండ కేంద్రంలో ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పాటు చేసు కొని లక్ష్యసాధనకు ఆలోచించాలన్నారు.ఇంటర్మీడి యట్ జీవితంలో టర్నింగ్ పాయింటని,ఈ దశలోనే భవిష్యత్ నిర్ణయమవుతుందని చెప్పారు.విద్యార్థినులు సెల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలపై దృష్టి పెట్టా లని సూచించారు.లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ణయించుకుని కష్టపడి చదివితే తప్పకుండా విజయం సాధించగలర న్నారు.భవిష్యత్ లో ఏఐ(కృత్రిమ మేధస్సు)రంగంలో కూడా అవకాశాలు విస్తృతంగా ఉంటాయని,ఆది శగా ఆలోచించాలని చెప్పారు.బాగా చదివి తల్లిదం డ్రులకు,గురువులకు,స్వంత ఊరికి మంచి పేరు తీసు కురావాలని పిలుపునిచ్చారు.ఎంత మంది విద్యార్థి నులు డాక్టర్లు కావాలని లక్ష్యంగా పెట్టుకుం టారో,అంతమందిని చదివించేందుకు తాను సహకరి స్తానని హామీ ఇచ్చారు.జిల్లా కలెక్టర్,డాక్టర్,ఇంజనీర్ కావాలనే లక్ష్యాల కోసం నాప్పూర్తి మద్దతు ఉంటుం దని స్పష్టం చేశారు.విద్యార్థినులందరికీ ఎంసెట్ కోచింగ్ మెటీరియల్ సదుపాయం ఇస్తామని తెలి పారు.ప్రతిరోజూ రెండు గంటలు అదనపు తరగతులు నిర్వహించాలని అధ్యాపకులను ఆదేశించారు.విద్యా ర్థులు ప్రతిరోజూ 10 గంటలుకష్టపడి చదువుకోవాలని విద్యార్థులు లక్ష్యసాధన కోసం క్రమశిక్షణతో చద వాలి.ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలె క్టర్ బి.చంద్రశేఖర్,జిల్లా ఎస్‌పిశరత్ చంద్ర పవర్,ఆర్ డిఓ వై అశోక్ రెడ్డి,డిప్యూటీ మేయర్ అశ్రఫ్ అమీర్ అలీ.కళాశాల ప్రిన్సిపల్ ఎం పద్మ పాల్గొన్నారు.

## విస్తరణ మరిచారు... ప్రమాదాలకు దారి తెరిచారు..!

### ప్రమాదంగా మారిన హాలియా వంతెన...
### విస్తరణ విస్మరించిన రహదారుల అధికారులు...
### ప్రమాదాలతో అయినా కళ్ళు తెరిచేనా...?

**ప్రజాపక్షం/హాలియా:** జాతీయ రహదారుల అధికారుల నిర్లక్ష్యానికి నిండు ప్రాణాలు బల వుతున్నా...అధికారులు కళ్ళు తెరవని తీరుపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు.వాహనాల రద్దీ కి అనుగుణంగా రహ దారులు విస్తరిస్తున్నా దాని పరిధిలోని వంతెన లను నిర్మించడంలో అధికారులు చేస్తున్న నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటు న్నాయి. ఇందుకు తాజాగా హాలియా పోలీస్ స్టేషన్ సమీ పంలో ఎడమ కాలువ పై ఉన్న బ్రిడ్జి మీద మంగళ వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు దుర్మరణం చెందిన సంఘటనే అందుకు నిదర్శనం. కోదాడ నుంచి జడ్చర్ల వరకు జాతీయ రహదారుల అధికారులు హాలియా వద్ద ఉన్న బ్రిడ్జి నిర్మాణంలో చేస్తున్న నిర్లక్ష్యం ఈప్రమాదాలకు కారణంగా చెబుతు న్నారు. వంతెన వాహన రద్దీకి అనుగుణంగా లేకపోవడంతో పాటు ఈబ్రిడ్జి పై గుంతలు ఏర్పడి వాహనదారులు తికమక పడుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. చిన్న చిన్న ప్రమాదాలు నిత్యకృత్యమే అని చెప్పాలి. వాహ నాల రద్దీ నానాటికి పెరుగుతున్న అధికారులు ఈ బ్రిడ్జిని విస్తరించి పోవడానికి కారణాలు మాత్రం చెప్పలేకపోతున్నారు. ఎన్నోసార్లు ప్రజలు ఈ బ్రిడ్జి వలన తమ ప్రాణాలు పోతు న్నాయి అంటూ మొరపెట్టుకున్న పట్టించు కునే నాధుడే కరువయ్యారు.



## సాగర్ సందర్శించిన శ్రీలంక మీడియా ప్రతినిధులు

**ప్రజాపక్షం/నందికొండ:** అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను బుధవారం శ్రీలంక మీడియా ప్రతిని ధులు సందర్శించారు. వారం రోజులుగా హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందుతున్న 29 మంది శ్రీలంక మీడియా ప్రతినిధుల బృందం నాగార్జునసాగర్ ను చేరుకున్న సందర్భంలో సాగర్ సిఐ శ్రీను నాయక్,ప్రోటోకాల్ ఆఫీసర్ దండ శ్రీనివాస్ రెడ్డిలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం వీరు తెలంగాణ టూరిజం లాంచీలో నాగార్జునకొండ పురావస్తు ఐలాండ్ మ్యూజియాన్ని సందర్శించారు. నాగార్జున కొండపై ఉన్న మూడవ శతాబ్దం నాటి పునర్నిర్మిత సింహళ విహారాన్ని( శ్రీలం) సందర్శించి 1800 సంవత్సరాల క్రితమే భారతదేశా నికి శ్రీలంకకి ఉన్న అనుబంధం గురించి తెలుసుకొని ఆనందం వ్యక్తం చేస్తూ సింహళ విహారం లోని బుద్ధ విగ్రహం వద్ద ఫోటోలు దిగారు. అనంతరం మహా స్థూపం ధ్యాన మందిరంలో బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు వీరిచే ధ్యానం చేయించారు.వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ, నాగా ర్జునసాగర్ డ్యాం, బుద్ధవనం విశేషాలను వివరించారు.వీరితో పాటు స్థానిక ఎస్ఐ ముత్తయ్య ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.



## బదిలీలు ఎక్కడ? ఒకే చోట అధికారుల తిష్ట!

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండలంలోని పలు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులు ఏళ్ల తరబడి ఒకే చోట కొనసాగుతుండడం పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతుంది. సాధారణంగా ప్రతి రెండు నుంచి మూడు సంవత్సరాలకు ఒక సారి బదిలీలు జరగాల్సి ఉన్నా.. ఇక్కడ మాత్రం పలువురు అధికా రులు 10 ఏళ్లకు పైగా అదే స్థానంలో కొనసాగుతున్నారని ఆరోప ణలు వినిపిస్తున్నాయి.

ముఖ్యంగా పంచాయతీ రాజ్ ఎన్ఆర్ఈజీఎస్, పోలీస్, విద్య, వైద్య, తదితర శాఖల్లో పని చేస్తున్న కొంత మంది అధికారులు ప్రభావంతమైన వ్యక్తుల ఆశ్రయంతో బదిలీల నుంచి తప్పించుకుం టున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మండలంలో అధికారులు బదిలీలు కేవలం కాగితాలపైనే జరుగుతున్నాయి వాస్తవానికి వారు ఇక్కడే తిష్ట వేసి వ్యవస్థను తమ చేతుల్లోకి తీసుకుంటున్నా రని స్థానిక తాజా మాజీ ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు.

**అవినీతి ఆరోపణలు..** ఏళ్ల తరబడి ఒకే చోట ఉండటం వల్ల కొందరు అధికారులు రాజకీయ నాయకులతో సన్నిహిత సంబం ధాలు ఏర్పరచుకొని, సంక్షేమ పథకాల అమలులో వివక్షత చూపు తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కొంతమంది ప్రజలు, లబ్ధిదా రుల ఫైలు కదలాలంటే లావాదేవీలు తప్పనిసరి అనే పరిస్థితి నెల కొన్నదని చెప్తున్నా రు. సామాన్య ప్రజలు తమ సమస్యలను తెలి పేందుకు వెళ్లిన కనీస విలువలు ఇవ్వకుండా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.

**సిబ్బంది మార్పిడి లోపం..** బదిలీలు జరగకపోవడంతో అధికారు లకు అవకాశాలు దక్కడం లేదని అదే సిబ్బందిని కొనసాగించడం వల్ల పనితీరు మందగించిందని ఉద్యోగ వర్గాలు అంటున్నారు. ప్రభుత్వం పారదర్శకత కోసం బదిలీ విధానాన్ని అమలు చేస్తున్న ప్పటికీ మండల స్థాయిలో మాత్రం ఆదేశాలు అమలు కావడం లేదని తెలుస్తుంది.

**ప్రజల డిమాండ్..** సామాజిక కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయ కులు మాట్లాడుతూ వెంటనే అన్ని శాఖల అధికారులపై సమగ్ర సమీక్ష చేపట్టి ఒకే చోట ఎక్కువ కాలం కొనసాగుతున్న వారిని బది లీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. మండల పరిపాలనలో పారద ర్శకత బాధ్యత వ్యవహారం రావాలంటే అధికారుల రొటేషన్ తప్ప నిసరని స్పష్టం చేస్తున్నారు. మండలంలో బదిలీలు జరగకపోవడం పై ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలంటే జిల్లా ఉన్నతా అధికా రులు ఆదేశాలు బదిలీల విషయంలో తప్పనిసరని పలువురు అంటున్నారు.

## స్థల సేకరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : సూర్యాపేట జిల్లాలో నూత నంగా ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయానికి కావల్సిన స్థల సేకరణ కోసం బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని కేశారంలో పరిశీలిం చారు. ఈ స్థల పరిశీలన బృందంలో కేంద్ర విశ్వవిద్యాలయ సంఘ టన్ డిప్యూటీ కమీషనర్ సంతోష్, అసిస్టెంట్ కమీషనర్ ఇజ్రా యిల్, నల్లగొండ కేంద్ర విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీనివాస్, సూ ర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవ్, తహశీల్దార్ కృష్ణయ్యలు ఉన్నారు.





## దశదిన కర్మలో ఎమ్మెల్సీ

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలోని వెంకటేశ్వర గార్డెన్స్‌లో పల్లె పెద్ద గోపాల్ రెడ్డి దశదిన కర్మలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై గోపాల్ రెడ్డి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, పల్లె శేఖర్ రెడ్డి, తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఆత్మకూర్ 13వ వార్డు మెంబర్ మత్స్యగిరి గౌడ్



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ 13వ వార్డు సభ్యులు రాగటి మచ్చగిరి ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై, తెలంగాణ ప్రభుత్వ విప్, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య చేస్తున్న సేవలకు అకర్షితులై బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ పిఏసిఎస్ చైర్మెన్ జిల్లాల శేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నరసింహ చారి పాల్గొన్నారు.

## బిజెపిలోకి లింగయ్య



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) :** ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగంలో ఉపాధ్యక్షులుగా కీలక పాత్ర పోషించిన యువ నాయకుడు భాషబోయిన లింగయ్య భారతీయ జనతా పార్టీలో చేరారు. యాదాద్రి భువనగిరి బీజేపీ జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి సమక్షంలో వారి నివాసంలో లింగయ్యకి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితో పాటు గ్రామ సర్పంచ్ నర్రాముల రామలింగయ్య, బీజేపీ మండల నాయకులు బండి ఉప్పలయ్య ఉన్నా రు.

## ఘనంగా సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. సంజీవరెడ్డి 97వ పుట్టినరోజు వేడుకలను హుజూర్‌నగర్ నియోజకవర్గ ఐఎన్‌టియుసి అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్యగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిట్యాల అమరనాథ్‌రెడ్డి, పాశం రామరాజు, మద్దం నాగేందర్, తోట లక్ష్మయ్య, కందుల వెంకన్న, శీలం వీరయ్య, నాగరాజు నాయక్, గద్దం శ్రీను పాల్గొన్నారు.

# రైతులందరూ విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సూర్యాపేట జిల్లాలో భూమి పట్టాపాసుబుక్ కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు చేసుకునేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని విసి హాల్‌లో వ్యవసాయ శాఖ, రెవెన్యూ, మండల పరిషత్, సహకార సంఘం జిల్లా, మండల, గ్రామ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ (వెబ్‌ఎక్స్) మీటింగ్ నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందేందుకు రైతులకు ఐడి ఏ విధంగా దోహదపడుతుందో వివరించాలని సూచించారు. ప్రతి ఒక్క రైతు ఐడి నమోదు కావడం ద్వారా పారదర్శకత పెరుగుతుందన్నారు. దీని ద్వారా మోసాలు తగ్గుతాయని చెప్పారు. రైతు రిజిస్ట్రేషన్‌కు ఆధార్ కార్డు, భూమి పాసుబుక్ నంబరు, ఆధార్ లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్ తప్పనిసరిగా అవసరమని వివరించారు. రిజిస్ట్రేషన్‌ను దగ్గరలో ఉన్న అన్ని మీసేవ కేంద్రాల్లో, రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణాధికారి (ఏఇఓ) వద్ద నమోదు చేసుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తులో అన్ని రాష్ట్ర, కేంద్ర పథకాలు ఈ ఫార్మర్ రిజిస్ట్రీ ఐడి మీదనే ఆధారపడి ఇవ్వడం జరుగుతుందని అలాగే పంట రుణాలు, పత్తి కొనుగోలు, వరిపంట కొనుగోలు, వ్యవసాయ శాఖ ఆధారిత పథకాలు అన్ని కూడా ఈ రైతు రిజిస్ట్రీ ఐడి ఆధారంగానే అమలు చేస్తారని రైతులందరూ గమనించాలని కోరారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్మ్‌డ్ విభాగం నుండి సివిల్ పోలీసులుగా బదిలీ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** జిల్లా ఆర్మ్‌డ్ పోలీస్ విభాగం (ఏఆర్) నందు కానిస్టేబుల్స్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది నాగేశ్వరరావు, శ్రీధర్, భాస్కర్, వెంకటేశ్వర్లు, సోమయ్య, సుమన్, ఆనందరావులు సివిల్ విభాగానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బదిలీ అయిన సిబ్బంది జిల్లా ఎస్‌పి కె నరసింహను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. బదిలీ అయినా సిబ్బందికి మిఠాయిలు పంచి ఎస్‌పి శుభాకాంక్షలు తెలిపారు. ఆర్మ్‌డ్ విభాగం నందు క్రమశిక్షణతో పని చేశారని అభినందించారు. శాంతి భద్రతల విభాగంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించడంలో ముందుండాలని తెలియజేశారు. కొత్త బాధ్యతలను సామర్థ్యంతో, నైపుణ్యంతో నిర్వహించాలని సూచించారు. క్రమశిక్షణ కలిగి కొత్త అంశాలను ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ నేరాల నివారణ, నేరాల చేదనలో నైపుణ్యం కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి జనార్ధన్ రెడ్డి, డిఎస్‌పి నరసింహ చారి, పోలీస్ సంఘం అధ్యక్షులు రామచంద్ర గౌడ్, ఆర్ఎస్ఐ అన్వర్ పాల్గొన్నారు.

# రంజాన్ ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష



**ప్రజాపక్షం /భువనగిరి :** పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జిల్లాలోని ముస్లింలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ మినీ మీటింగ్ హాలులో నిర్వహించిన శాంతి సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రార్థనల సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, మసీదుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టి వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాను మతసామరస్యానికి ప్రతీకగా నిలపాలని కోరారు. అనంతరం అడిషనల్ ఎస్పీ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ రంజాన్ మాసంలో మసీదుల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, ఆర్డీఓ కృష్ణా రెడ్డి, మత పెద్దలు పాల్గొన్నారు.

# సూర్యాపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సూర్యాపేట పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటి ఆహ్వానం మేరకు బుధవారం ఆలయానికి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సతీష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ కమిటి ఆధ్వర్యంలో చైర్‌పర్సన్ నివేదిత లక్షాది, వైస్ చైర్మన్ షఫి, కౌన్సిలర్లు గునగంటి హేమ సతీష్, రాపర్తి భవాని శ్రీనివాస్, నాయకులు ఫారూఖ్, బైరబోయిన శ్రీనివాస్, బత్తుల రమేష్‌లను పూలమాలలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఆలయానికి విచ్చేసిన సందర్భంగా ఊరికి చివరి ఉన్న శ్రీ శబరినగర్ అయ్యప్పస్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని విధాల కృషి చేయాలని ఆలయ కమిటి వారు చైర్‌పర్సన్‌ని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు బెలిదె శ్రీనివాస్, కార్యదర్శి ఎల్గూరి రాంబాబు, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, కమిటి సభ్యులు మనసాని రామ్మూర్తి, నాగేశ్వర రావు, వేమిశెట్టి మధు పాల్గొన్నారు.

## దశదినకర్మలో సర్పంచ్



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు గురుకు శివ దశదిన కర్మ కార్యక్రమానికి రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ఉపసర్పంచ్ మోటె రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొడ్డు సాలయ్య, గోదాసు శ్రీమన్నారాయణ, గోదాసు పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మునగాల:** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మునగాల తహసిల్దార్ సరిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో యాంత్రీకరణ పథకంలో భాగంగా తైవాన్ స్ప్రెయర్ల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు మంజూరైన పంపులను ఆమె పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు చాలా రకాల సబ్సీడీలపై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని రైతులు దరఖాస్తు చేసుకుని పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో రమేష్ దీన్‌దయాల్, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, మండల రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ రామారావు, ఎఇవో మహిత, రైతులు కొప్పుల జైపాల్‌రెడ్డి, అన్నెం నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో సిఎం కప్‌కు కిట్స్ కళాశాల విద్యార్థినులు



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ పట్టణంలోని కిట్స్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినులు కరాటేలో రాష్ట్రస్థాయి సిఎం కప్‌కు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్లపల్లి గాంధీ తెలిపారు. బుధవారం సూర్యాపేటలో నిర్వహించిన కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలో సీనియర్ విభాగంలో బిటెక్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎం. వైభవి బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు. జూనియర్ స్థాయిలో డిప్లొమా రెండవ సంవత్సరం చదువుతున్న ఎన్.దీపిక బంగారు పతకం సాధించి రాష్ట్రస్థాయిలో ఎంపికైనట్లు తెఇపారు. జూనియర్ విభాగంలో జె.రవళి, అంజలి, యు.దీపిక వెండి పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నాగార్జునరావు, అధ్యాపకులు, కరాటే శిక్షకులు మాదవి, లత పాల్గొన్నారు.

## ఘనంగా సుపరిపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండల కేంద్రంలోని సంజీవయ్య నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం రోజున స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్‌గా సల్ల జానీ, తహసిల్దారుగా సల్ల సుశాంత్, మండలాభివృద్ధి అధికారిణిగా గోర్ల హారిక, ప్రధానోపాధ్యాయురాలిగా నకిరేకంటి లిఖిత, వివిధ హోదాలలో విద్యార్థులు చక్కటి ప్రదర్శన చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమానికి అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సునీత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఐటిపాముల జలజాక్షి అభినందించారు. అదేవిధంగా పాఠశాల అధ్యాపక బృందం నాగయ్య, పుష్పావతి, అబ్దుల్ రహీం, వసంతా దేవి, కుమారస్వామి, సునీత పాల్గొన్నారు.

## తిరుమలనాథునికి శంఖుచక్రాలు



**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని గుట్టపై నెలకొని ఉన్న శ్రీశ్రీశ్రీ తిరుమలనాథస్వామికి మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం బుధవారం శంఖుచక్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సతీసమేతంగా ప్రత్యేక పూజ, హోమం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ ఒరుసు రాజు పాల్గొన్నారు.



## మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులకు సన్మానం

**ప్రజాపక్షం/నాంపల్లి:** చండూర్ మున్సిపల్ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులుకు నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఉపాధ్యాయ బృందం బుధవారం ఆయనకు ఘన స్వాగతం పలికారు.అనంతరం బొకే అందజేసి,శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు,ప్రిన్సిపల్స్ సామల వెంకటేశం,చిలుకూరి రామేశ్వరి,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొని అభినందనలు తెలిపారు.

## బిఆర్ఎస్ ఏకైక కౌన్సిలర్ కు అభినందన



**ప్రజాపక్షం/ హాలియా:** హాలియా మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఏకైక కౌన్సిలర్ కడమంచి ప్రమీలశ్రీనివాస్ లకు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ మంతెన కోటిరెడ్డి అభినందించి సన్మానించారు.బుధవారం ఎమ్మెల్సీ చాంబర్లో ఏర్పాటుచేసిన ఒక కార్యక్రమంలో హాలియా నాలుగో వార్డ్‌లో జనరల్ అభ్యర్థిపై పోటీ చేసి గెలుపొందిన జంగాల మహిళ కడమంచి ప్రమీల గెలుపు అద్భుతమని ఎమ్మెల్సీ వారి దంపతులను సన్మానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ జనరల్ స్థానంలో బలమైన కాంగ్రెస్ అభ్యర్థిపై ఒక మహిళ గెలిపే లక్ష్యంగా పోరాడి విజయాన్ని సాధించిన తీరు కాంగ్రెస్ పార్టీకి ఒక హెచ్చరిక లాంటిదని చెప్పారు.

## మహానుభావుడు సేవాలాల్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** గిరిజన జాతి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహానుభావుడు సంత్ సేవాలాల్ అని కౌన్సిలర్ డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. బుధవారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను పట్టణంలోని 18వ వార్డులో ఘనంగా నిర్వహించారు. మాజీ కౌన్సిలర్ మాలోతు కమల చంద్రునాయక్, నిమ్మల వెంకన్న, రవి, ధర్మ, శ్రీను, గుండా లక్ష్మయ్య, బంటు శ్రీనివాస్, సత్యనారాయణ, మూడావత్ స్వామి, జ్యోతి, రాములు పాల్గొన్నారు.

## యూరియా అందుబాటులో ఉంచాలి

**ప్రజాపక్షం/రామన్నపేట :** రామన్నపేట మండలంలో రైతులకు సరిపడు యూరియా అందుబాటులో ఉంచి, ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా పారదర్శకంగా అందించాలని, రైతులను అయోమయానికి గురించేసే యాపును ఎత్తివేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పెంటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి వెంకటేశం ఉన్నారు.

## నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న డాక్టర్ పల్లె కిషోర్ కుమార్



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** తెలుగు నాటక రంగ పద్యాల కళాకారుడిగా,తబలిస్ట్‌గా,స్టేషన్ సింగర్‌గా సంగీతాన్ని ప్రాణంగా భావిస్తూ ముందుకు సాగుతున్న నల్లగొండ పట్టణానికి చెందిన డాక్టర్ పల్లె కిషోర్ కుమార్‌కి నేషనల్ ఐకాన్ అవార్డు లభించింది.సంగీతం సామాజిక సేవల రంగాల్లో ఆయన చూపుతున్న చురుకైన సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం చేశారు.డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ ప్రస్తుతం జన మైత్రి ఫౌండేషన్ నల్లగొండ జిల్లా అధ్యక్షుడిగా పనిచేస్తూ సామాజిక కార్యక్రమాల్లో విశేష సేవలు అందిస్తున్నారు.ఇప్పటివరకు ఆయన దాదాపు 175కు పైగా జాతీయ స్థాయి అవార్డులు అందుకోవడం విశేషం.చెన్నై,బెంగళూరు, మైసూరు సహా పలు రాష్ట్రాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆయన ప్రతిభకు ప్రశంసలు దక్కాయి.ఈ విజయాలకు ప్రోత్సాహం అందించిన వారిలో ఐఏఎస్ అధికారి రెహ్మాన్,ఇన్ కామ్ టాక్స్ ఆఫీసర్ నాగేశ్వరావు,హైదరాబాదుకు చెందిన సినీ దర్శకుడు డాక్టర్ మాగంటి ప్రసాద్ బాబు,జనమైత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ ఆధ్వర్యంలో ప్రముఖుల సహకారంతో డాక్టర్ కిషోర్ కుమార్ తెలుగు నాటక రంగంలో మరింత గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఈ అవార్డు కార్యక్రమం ఈనెల 17న చెన్నైలో ఘనంగా నిర్వహించబడింది. అమెరికా యూనివర్సిటీ ప్రెస్ ప్రపంచ శాంతి కోత సంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో కళా, సామాజిక సేవలకు అంకితమైన వ్యక్తులను సత్కరించింది.డాక్టర్ పల్లె కిషోర్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని అవార్డులు అందుకుంటూ,సంగీతం సామాజిక సేవల ద్వారా సమాజానికి సేవ చేయాలని అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

## వైభవంగా శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం



**ప్రజాపక్షం/నాంపల్లి:** మండల కేంద్రంలోని పెద్దాపురం గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఓం నమశ్శివాయ నినాదాలతో భక్తులు రథాన్ని లాగుతూ ఉత్సవాన్ని విజయవంతం చేశారు.గ్రామ సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్,రాందాస్ తండా గ్రామసర్పంచ్ మెగావత్ చిట్టి శ్రీనివాస్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మెగావత్ కృష్ణ నాయక్ లు వేరువేరుగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగా సర్పంచ్ మెగావత్ చిట్టి శ్రీనివాస్ నాయక్ రెండు రోజుల పాటు డీజే సాంగ్స్‌కు సహకారం అందించారు.అలాగే యువజన నాయకులు మెగావత్ కృష్ణ నాయక్ రూ.20వేలు విరాళంగా అందించి తన వంతు సహకారం తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్లె వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ పెద్దాపురం గ్రామంలో నిర్వహించిన రథోత్సవం భక్తిశ్రద్ధలతో,ఆనందోత్సాహాలతో సాగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగారెడ్డి సమక్షంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి,వార్డ్ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇష్టంతో చదివితే విజయం సాధించవచ్చు




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కష్టంతో కాకుండా, ఇష్టంతో చదివితే తప్పనిసరిగా విజయం సాధించవచ్చని ఎంఈవో నాగేశ్వర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్, చింతకుంట్ల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు స్థానిక శ్రీ క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాల యజమాన్యం వారు ఎంఈవో నాగేశ్వర్ రావు చేతుల మీదుగా ఆల్‌ఇన్‌వన్ బిట్ బ్యాంక్ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల సినియర్ ఉపాధ్యాయులు జనార్ధన్‌రెడ్డి, యాదగిరి, సరస్వతి, చింతకుంట్ల పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వర్‌రావు, లింగయ్య, శ్రీక్రాంతి డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ గుంటోజు ఆంజనేయులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దుండిగళ్ళ అశోక్, ఏవో ఎర్రమాద గోవర్ధన్‌రెడ్డి, అధ్యాపకులు చిన్నానాయక్, నరేంద్రచారి, నాగయ్య, శేఖర్ పాల్గొన్నారు.

## మల్లన్న బ్రహ్మోత్సవాలకు ఉత్సాహభరిత ముగింపు



**ప్రజాపక్షం/రామన్నపేట :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నిధానపల్లి గ్రామంలోని మల్లన్నగుట్టపై స్వయంభూగా వెలసిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు భక్తి ఉత్సాహాల నడుమ ఘనంగా కొనసాగుతున్నాయి. చిన్న శ్రీశైలంగా పేరుగాంచిన ఈ క్షేత్రం భక్తులతో కిటకిటలాడుతోంది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారి పాదార్చనాభిషేకం, కళ్యాణం (తలంబ్రాలు) వైభవంగా నిర్వహించారు. వేదఘోషాలు, మంగళవాయిద్యాల మధ్య జరిగిన ఈ దివ్య కల్యాణం ఆలయ ప్రాంగణాన్ని ఆధ్యాత్మిక కాంతులతో నింపింది. అగ్నిగుండాలు ప్రధాన ఆకర్షణ బ్రహ్మోత్సవాల హైలెట్‌గా నిలిచింది. అగ్నిగుండాల కార్యక్రమం తెల్లవారుజామున నిర్వహించిన ఈ ఆచారంలో భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. అగ్నిగుండాలను గెలుచుకుంటూ భక్తులు చూపిన ఆత్మస్థైర్యం, విశ్వాసం అక్కడి వాతావరణాన్ని ఉత్కంఠభరితంగా మార్చింది. 'హర హర మహాదేవ' నినాదాలతో మల్లన్నగుట్ట మారుమోగింది. కొండపై ఉన్న పవిత్ర కోనేటి స్నానానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది.



## బాలమ్మ మృతి బాధాకరం

**ప్రజాపక్షం/మునుగోడు:** మునుగోడు మండలం చలమడ గ్రామానికి చెందినసిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మరబోయిన లాలయ్య తల్లి బాలమ్మ మృతి పట్ల ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.బాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ఆయన బుధవారం చలమడ గ్రామానికి వెళ్లి బాలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ బాలమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని అన్నారు.ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెపరు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు టి వెంకటేశ్వర్లు,గ్రామ శాఖ కార్యదర్శి నందిపాటి అశోక్,పగిళ్ల యాదయ్య,గంగాదేవి గాలయ్య, గౌరీ శంకర్,నెల్లికంటి యాదయ్య పాల్గొన్నారు.

## చిన్నారులకు ఆశీస్సులు





**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని జక్కలవారిగూడం మాజీ సర్పంచ్ జక్కల శ్రీనుపద్మ దంపతుల కుమార్తెఅక్షిత,కుమారుడు వర్షిత్‌ల నూతన పట్టు వస్త్రల అలంకరణ కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం,డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేతలు వేరువేరుగా హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తీర్పారి వెంకటేశ్వర్లు, గురిజా రామచంద్రం, జిల్లా సమితి సభ్యులు సురిగి చలపతి, మండల కార్యదర్శి చాపల శ్రీను, ఈదులకంటి కైలాస్, కట్కూరి లింగస్వామి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,బూడిద లింగయ్య యాదవ్,పాలకూరి నరసింహ, జక్కల మల్లేష్, జక్కల మహేష్,కాటం వెంకన్న పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ విధానాన్ని ఎత్తివేయాలి

**ప్రజాపక్షం/వేములపల్లి:** యూరియా ఆన్లైన్ విధానాన్ని ఎత్తివేసి పాత పద్ధతిని కొనసాగించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పెదమం భరత్ అన్నారు బుధవారం శెట్టిపాలెం గ్రామంలోని రైతులు యూరియా కోసం కోఆపరేటివ్ బ్యాంకు ను ముట్టడించారు.ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ రైతుల కోసం ఏర్పాటు చేసిన ఆన్లైన్ విధానంలో అవకతవకలు జరుగుతున్నాయని రైతుల పేరు చెప్పి రాజకీయ నాయకులు అడ్డదారుల్లో యూరియాని అమ్ముకుండవడం ద్వారా రైతులు నష్టపోతున్నారని అన్నారు. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జవాజి సత్యనారాయణ,జిల్లా నాయకులు బుల్లెద్దు లావయ్య,వార్డు సభ్యులు పెదమం ప్రసాద్ ఇరగదీన్ల జ్యోతి నవీన్ ఇరుగుదండ్ల నరేష్‌పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నకిరేకల్ :** తెలంగాణ రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టి ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్,డైరీలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఎమ్మెల్యేలు వేముల వీరేశం,కవ్వంపల్లి సత్యనారాయణ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు తెలిపారు.సంఘం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కాసీం, గాయకుడు దరువు ఎల్లన్న,ఉద్యోగుల సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.





## ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరాలు

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : ప్రతి విద్యార్థి ఇష్టంతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిఐఈఓ భాను నాయక్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య ఆధ్వర్యంలో ఫేర్వెల్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, వాసు, భాషీ రునిస బేగం, సైదులు, గురవయ్య, గోపమని, లలిత, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి



ప్రజాపక్షం/నకిరేకల్ : విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని మండల ప్రత్యేక అధికారి డాక్టర్ ఎస్.కిరణ్ కుమార్, ఎంపిడిఓ జే వెంకటేశ్వరరావు కోరారు.బుధవారం నకిరేకల్ పట్టణంలోని గురుకుల పాఠశాల,ఎస్‌సి ఏ,బి బాలికల పాఠశాల,కళాశాల వసతి గృహాలను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.అనంతరం గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రానున్న వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఆయా వసతి గృహాల అధికారులు ఉన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాపక్షం/నకిరేకల్ : శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలలో భాగంగా నకిరేకల్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రి సహకారంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈశిబిరంలో 150 మందికి పరీక్షలు చేసి 90 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. వారిని హైదరాబాద్ శంకర్ కంటి ఆసుపత్రికి తీసుకెళ్లారు.ఈకార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ గర్రె శ్రీనివాసులు, నల్లగొండ జిల్లా అధ్యక్షులు దేవరశెట్టి శ్రీనివాసులు,సభ్యులు పారేపల్లి రంగయ్య,పాలవరపు యాదగిరి,గుడిపాటి శంభు లింగం,గోదాల సురేష్ రెడ్డి, గుంటి లక్ష్మయ్య,గాంధి,గోదాల మమత,మంగతాయి, భాగ్య లక్ష్మి, కంటి ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సామేల్ పరామర్శ

ప్రజాపక్షం/అర్వపల్లి : బిఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుంచమర్తి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మన్నె లక్ష్మి నర్సయ్య ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ దశదిన కర్మకు హాజరై కుటుంబీకులను పరామర్శించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్, నాయకులు గుడిపల్లి మధుకర్ రెడ్డి, చింతకుంట్ల వెంకన్న, వెల్పుల రమేష్, దాసరి సోమయ్య, తాటిపాముల జలంధర్ పాల్గొన్నారు.



# 24న చలో సెక్రటేరియట్ విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర జెఏసి ఆధ్వర్యంలో జరుగనున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని టిజిఆర్‌టిసి జిల్లా జెఏసి నాయకులు పిలుపునిచ్చారు.ఈనెల 24న నిర్వహించనున్న చలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిస్తూ బుధవారం నల్లగొండ టిజి ఆర్‌టిసి డిపోలో జిల్లా జెఏసి ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఆర్‌టిసి కార్మికుల న్యాయమైన డిమాండ్ల అమలులో వివక్ష చూపించిందని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా గత ప్రభుత్వ విధానాలనే కొనసాగిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆర్‌టిసిని ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో



విలీనం చేయాలని ట్రేడ్ యూనియన్లపై విధించిన ఆంక్షలను ఎత్తివేసి యూనియన్ల పునరుద్ధరణ జరపాలి 2021,2025 వేతన సవరణలను తక్షణమే అమలు చేసిపెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జెఏసి నాయకులు బాసాని వెంకటయ్య,బి.నరేందర్,జిల్లా నాయకులు ఎన్‌ఆర్‌సి రాజు,టీజే రావు, ఎన్.జానయ్య,టీసీఎస్ రెడ్డి,కె.కుమార్,జి.రాజేశ్, కె.నర్సింహా,టీఆర్ రెడ్డి,ఎంఎస్ రావు,జి.లింగయ్య, ఎస్.ఆంజనేయులు,ఎండీ సాధిక్,టి. నాగరాజు టీజే రావు,కె ఎల్ నాయక్ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన లిటిల్ ఫ్లవర్ విద్యార్థులు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఈనెల 16న నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీల్లో పట్టణంలోని హౌజింగ్‌బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థులు వివిధ అంశాల్లో తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ తెలిపారు. బుధవారం క్రీడల్లో ప్రతిభచాటిన శ్రీధర్, మోక్ష, ఉజ్వల్ ప్రభాస్, గంజి బేబి ప్రియ, బబ్లులను ఆయన అభినందించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మానసికంగా, సాంకేతికంగా కూడా బాగా తర్ఫీదు పొంది ఏ కష్టాన్ని అయినా అర్థం చేసుకొని సునాయాసంగా ఎదుర్కొనే మనో ధైర్యాన్ని ఇస్తుందని, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొని గెలిస్తే ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థులు ఈనెల 20 నుంచి 23 తేదీల్లో హన్మకొండలోని స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జెన్సీ జయరాజన్, హెచ్ఎం సుజయ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు మున్సిపాలిటీ తొలి కౌన్సిల్ సమావేశం

ప్రజాపక్షం/చండూరు: చండూరు మున్సిపాలిటీ తొలి కౌన్సిల్ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మున్సిపాలిటీలో పెండింగ్‌లో ఉన్న ప్రధాన సమస్యలు, ప్రస్తుతం మున్సిపాలిటీలో కొనసాగుతున్న పనులు , పెండింగ్‌లో ఉన్న పనులు పై విస్తృతంగా చర్చించారు. 15 కోట్ల రూపాయల ప్రాజెక్టు లో భాగంగా చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి సమగ్రంగా సమీక్షించారు. ప్రజలకు అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టులను త్వరితగతిన ప్రారంభించే విధంగా కార్యాచరణ చేపట్టాలని కౌన్సిల్ సమావేశంలో నిర్ణయించారు. ముఖ్యంగా పట్టణంలో పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని



కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవ ఆమోదం తెలిపారు. మున్సిపల్ చైర్మన్ కోడి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వైస్ చైర్మన్ భూతరాజు దశరథ ,కమీషనర్ ఎల్. మల్లేశం , కౌన్సిలర్లు తేలుకుంట్ల రమాదేవి చంద్రశేఖర్ , ధుపిపాక వాసు, సామ సుజాత యాదవరెడ్డి , జెల్ల ధనమ్మశ్రీనివాస్ , కొండ్రెడ్డి మధు, కోడి సుష్మావెంకన్న, కలిమికొండ పారిజాతజనార్ధన్, కటకం రమేష్ , వార్డు ఆఫీసర్ సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్ షిప్స్ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి




ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయాంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని,స్కాలర్‌షిప్ రీయాంబర్స్‌మెంట్‌కు సంబంధం లేకుండా విద్యార్థులకు హాల్ టికెట్లు,సర్టిఫికెట్లు మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్. రజినీకాంత్,రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులు యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగంలో మార్పు అవసరమని,ఆమార్పు కోసం విద్యార్థులు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగించారని తెలిపారు.అయితే రెండు సంవత్సరాలు పూర్తయినా విద్యాశాఖకు మంత్రి లేకపోవడం, ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేయడం ఆందోళనకరమని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ ఫీజు రీయాంబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని వారు స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్,మమత, కిరణ్, అశోక్ రెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు నరేష్,తారాసింగ్, రమ్య,శ్రీకాంత్, అక్బర్,అజయ్, భరత్, విఘ్నేష్, కుర్ర సైదా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## విఒ భవన నిర్మాణానికి భూమిపూజ

ప్రజాపక్షం/మర్రిగూడ: మండలంలోని సారంపేట గ్రామంలో ఉపాధి హామీ పథకం కిందశివన్నగూడ,సరంపేట గ్రామంలో పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న గ్రామ సంఘం (విఓ) భవన నిర్మాణానికి బుధవారం ఘనంగా భూమి పూజ నిర్వహించారు.ఈకార్యక్రమానికి సరంపేట గ్రామ సర్పంచ్ నక్క రాములమ్మరవి ముఖ్య అతిథిగా హాజరై పూజలు నిర్వహించి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఏపిఎం వెంకట్,ఏఇ హరీష్, పంచాయతీ కార్యదర్శి రాకేష్,ఫీల్డ్ అసిస్టెంట్ సల్వోజ్ యాదయ్య, వార్డు సభ్యులు కత్తుల శివరాణి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన మున్సిపల్ చైర్మన్



ప్రజాపక్షం/భువనగిరి : భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న చైర్మన్, వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం, పురపాలక పరిధిలోని పలు అభివృద్ధి పనుల గురించి వారు చర్చించుకున్నారు. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో భువనగిరి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా శ్రీవాణి రవి కుమార్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, ఎమ్మెల్యే సహకారంతో ముందుకు సాగుతామని వారు వెల్లడించారు.

## హామీలను అమలు చేయాలి

ప్రజాపక్షం/వలిగొండ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను మేనిఫెస్టోలో ఇప్పటివరకు ఉద్యమకారుల హామీలను నెరవేర్చక పోవడానికి రెండున్నర సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు ఉద్యమకారులను గుర్తించకపోవడం వలన రాష్ట్రంలోని ఉద్యమకారులంతా మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టక తప్పదని ఈ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చినప్పటినుండి ఇప్పటివరకు తొలి దశ మల్లీ దశ ఉద్యమకారులు ఎంతో మంది మరణించారని ఇకనైనా ప్రభుత్వం స్పందించి ఉద్యమకారుల కోరికను నెరవేర్చాలని లేనియెడల ఉద్యమకారులు తమ కార్యాచరణ రూపొందిస్తారని ఉద్యమకారుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న ఒక పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## ప్రజా పోరాట వేగుచుక్క కామ్రేడ్ శేఖర్‌రెడ్డి

ప్రజాపక్షం/డిండి; ప్రజా పోరాటపు వేగుచుక్కగా కార్మిక కర్షక పోరాటాల వెలుగు రేఖగా తన చివరి శ్వాస వరకు కమ్యూనిస్టు పార్టీ కోసం ప్రజల కోసం పాటుపడిన విరామమెరుగని కమ్యూనిస్టు కామ్రేడ్ తిప్పర్తి శేఖర్‌రెడ్డి సేవలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని సిపిఐ డిండి మండల సహాయ కార్యదర్శి, ఖానాపూర్ మాజీ సర్పంచ్ తిప్పర్తి విజేందర్‌రెడ్డి అన్నారు. బుధవారం అమరజీవి కామ్రేడ్ తిప్పర్తి శేఖర్‌రెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా ఖానాపూర్ గ్రామంలో పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో ఎర్రజెండాలు చేతబట్టి డప్పు చప్పులతో కామ్రేడ్ శేఖర్‌రెడ్డి స్మారక స్థూపం వద్దకు ర్యాలీగా చేరి స్థూపం వద్ద పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి శేఖర్‌రెడ్డి స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు వడ్డెమాను లచ్చయ్య, శాఖ కార్యదర్శి కొత్తగొల్ల చిన జంగయ్య, పెద జంగయ్య, శ్రీను, దామోదర్‌చారి, వెంకటయ్య, శ్రీను, పార్టీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గొరిల్లా వేషంలో కోతుల తరిమివేత



ప్రజాపక్షం/నకిరేకల్ :మండలంలోని చందు పట్ల గ్రామంలో కోతుల బెడదకు వినూత్నంగా చెక్ పెట్టారు గ్రామస్తులు. గ్రామ సర్పంచ్ దిగోజు లతా వెంకటాచారి, వార్డు సభ్యుడు సంద్ర సంతోష్,యువకులు పుట్ట రాజు,కొల్లు సైదులు కలిసి గొరిల్లా వేషం ధరించి గ్రామంలో సంచరించారు. గొరిల్లా వేషం చూసి కోతులు భయపడి గ్రామాన్ని విడిచిపెట్టినట్లు గ్రామస్తులు తెలిపారు. పంటలు,ఇళ్లపై దాడులు చేస్తున్న కోతుల సమస్యతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఈ వినూత్న చర్య తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమం



ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కోట సుధాకర్ తల్లి సోమలక్ష్మ మ్మ దశదిన కర్మ కార్యక్రమానికి హాజరైన రామన్నపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గరిక సత్యనారాయణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, ఉపసర్పంచ్ మోటె రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొడ్డు సాలయ్య, గోదాసు శ్రీమన్నారాయణ, గోదాసు పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

## 150 మందికి వైద్య పరీక్షలు



ప్రజాపక్షం/అర్వపల్లి : గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న అన్నారు. మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో బుధవారం ఉషోదయ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి కళ్ళద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సుధాకర్, వార్డు సభ్యులు మర్రి లతీఫ్, గంట రవి, తవిటి సైదులు, శారద నాగరాజు, ముఢావత్ తనేష్, స్రవంతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి మండల జనరల్ సెక్రటరీగా నాతి భిక్షపతి

ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం ) : బిజెపి మండల జనరల్ సెక్రటరీగా నాతి భిక్షపతిని నియమించారు. మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ ఆధ్వర్యంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి బిజెపి మండల జనరల్ సెక్రటరీగా నాతి భిక్షపతిని నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బందారు సత్యనారాయణ, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కార్యదర్శులు మేడి సాగర్ పాల్గొన్నారు.

# ప్రజా పాలనతోనే ప్రగతి : ఎమ్మెల్యే



ప్రజాపక్షం/చింతపల్లి : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వం లోని ప్రజా పాలనతోనే రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తుందని దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ అన్నారు. మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కందుల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించారు. అదే విధంగా ధైర్యపురి తండా గ్రామంలో ఇందిరమ్మ గృహాలను, గాసిరాం తాండలో హైమాక్స్ లైట్స్‌ను బాలునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి చేరుతున్న సంక్షేమం, ప్రతి వీధిలో జరుగుతున్న అభివృద్ధే ప్రజా పాలన ప్రగతికి సాక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, తాసిల్దార్ విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, నాయకులు ముచ్చర్లగిరి, శ్రీను పాల్గొన్నారు.

# 20నుంచి సిఎం కప్ రాష్ట్ర స్థాయి సెకండ్ ఎడిషన్ ఖో..ఖో పోటీలు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ఈనెల 20 నుండి 23 వరకు నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి సీఎం కప్ సెకండ్ ఎడిషన్ ఖో..ఖో బాలురు,బాలికల క్రీడా పోటీలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన తన ఛాంబర్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఖో..ఖో క్రీడా పోటీలలో రాష్ట్రం లోని 33 జిల్లాల నుండి ఖో..ఖో క్రీడాకారులు పాల్గొనున్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని చెప్పారు. క్రీడాకారులకు వసతి,భోజనం, తాగునీరు, వైద్య సదుపాయాలు,భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.స్టేడియం ప్రాంగణంలో పరిశుభ్రత, లైటింగ్, తాత్కాలిక గ్యాలరీలు, పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, అంబులెన్స్ సేవలు సిద్ధంగా ఉంచాలని,క్రీడా మైదానాన్ని సదుపాయా లు, ప్రమాణాల ప్రకారం సిద్ధం చేయాలని, ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని చెప్పారు. అలాగే వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని, ప్రతి విభాగం తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.జిల్లా ప్రతిష్టకు తగిన విధంగా సీఎం కప్ ఖో..ఖో క్రీడా పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఆర్‌డిఓ వై. అశోక్ రెడ్డి, డిఇఓ భిక్షపతి, జిల్లా క్రీడల అధికారి అక్బర్ అలీ, జడ్పీ సీఈవో శ్రీనివాసరావు ఉన్నారు.

# యాద్గార్‌పల్లిని సందర్శించిన గ్రూప్-1 అధికారులు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: ఇటీవల జరిగిన గ్రూప్ 1 ఎంపికై నియామకాలు పెందిన అధికారులు క్షేత్ర స్థాయిలో భాగంగా మండలంలోని యాద్గార్‌పల్లి గ్రామపంచాయతీలో రెండు రోజులుగా అధ్యయనం చేశారు. బుధవారం గ్రామంలోని జడ్పీహైస్కూల్‌ను నలుగురు ట్రైనీ డీఎస్పీలు ఆస మనీష్, బొప్పిడి లలితలహరి, చింత రాహుల్, పాపినేని అఖిల్, మున్సిపల్ కమీషనర్ ఎస్.రాఘవేందర్‌రెడ్డి, సీటీవో రెడ్డిబోయిన మేరి గోల్డ్‌లు సందర్శించారు. గ్రామంలో ప్రతి శాఖల వారీగా పేదవారికి అందాల్సిన సంక్షేమ పథకాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారిని బుధవారం గ్రామ సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో ఎం.రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్, వార్డు సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.బాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజలందరికీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆశీస్సులు

ప్రజాపక్షం/దేవరకొండ; దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ప్రజలందరికి శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం దేవరకొండ మండలంలోని ముదిగొండ కమలాపూర్ గ్రామంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## ఎస్ఆర్ఐ మ్యాపింగ్ 75శాతం చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ నియోజకవర్గంలో ఓటరు జాబితా విస్తృత సవరణ మ్యాపింగ్ పనులు 75శాతం చేయాలని తహసీల్దార్, నియోజకవర్గం ఎఐఆర్‌ఓ పి.శ్రీనివాస్ కోరారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల, అడవిదేవులపల్లి, మిర్యాలగూడ మండలాలు, మిర్యాలగూడ పట్టణంలో 2,41,657 మంది ఓటర్లు ఉండగా ఇప్పటివరకు 1,57,270 మంది ఓటర్లను బీఎల్‌వోలు ఓటరు జాబితాలోని ఓటర్లను సరిచేశారని అన్నారు. నియోజకవర్గంలో 300 మంది బీఎల్‌వోలు, ఆశా వర్కర్లు ఎస్ఐఆర్ మ్యాపింగ్ 65శాతం చేశారని , 75శాతం మార్చి నెలలో పూర్తి చేస్తారన్నారు.



## సమాజాభివృద్ధిలో ట్రస్మా కీలక పాత్ర

### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: సమాజ అభివృద్ధిలో ట్రస్మా కీలక పాత్ర పోషిస్తుందని ఆర్అండ్‌బి, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ట్రస్మా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను మంత్రి ఆవిష్కరించి మాట్లాడారు. విద్యారంగంలో ట్రస్మా చేస్తున్న సేవలను అభినందిస్తూ భవిష్యత్తులో కూడా విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర నాయకుడు కొలనుపాక రవికుమార్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు గాదె రవీందర్‌రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ అలుగుబెల్లి శ్యాంసుందర్‌రెడ్డి, అమరేందర్ రెడ్డి, జయరాజ్, శ్రీపతి శ్రీనివాస్, పోలోజు నాగేందర్, జానారెడ్డి, సత్యశ్రీ, జోసెఫ్, ఫయాజ్, గణేష్, కెకె.జయరాజన్, వెంకట్‌రెడ్డి, జానకిరాంరెడ్డి, లింగయ్య, వేణు, సుల్తానా పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం



ప్రజాపక్షం/కోదాడ రూరల్ : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ తమవంతు సహకారం అందించాలని మండల విద్యాధికారి సలీం షరీఫ్ కోరారు. బుధవారం తొగర్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అవసరాల నిమిత్తం రైస్‌మిల్ అధినేత యాద వెంకన్న రూ.5వేల విలువైన గ్యాస్ సిలిండర్, పొయ్యిని పాఠశాలకు ఎంఈఓ సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభ్యర్థనపై తక్షణమే స్పందించి విద్యార్థుల సౌకర్యార్థం విరాళం ప్రకటించిన యాద వెంకన్నను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లిక్కి గురవమ్మ, ఉపసర్పంచ్ ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా మిగిలిన దేవాదుల కాల్వ పనులు పూర్తి చేయాలి

ప్రజాపక్షం/గుండాల; అసంపూర్తిగా మిగిలిపోయిన దేవాదుల కాల్వ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య కోరారు. బుధవారం దేవాదుల కాల్వ ద్వారా వస్తున్న నీటిని ఆయన పరిశీలించి మాట్లాడుతూ దేవాదుల కాల్వ పనులు అసంపూర్తిగా పూర్తి కావడంతో గుండాల మండల వ్యాప్తంగా రైతుల ఆయకట్టుకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని, గత ప్రభుత్వ పూర్తి కావాల్సిన కాల్వ పనులు ప్రభుత్వం మారిన నేటికి పూర్తి కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. తక్షణమే ప్రభుత్వం, అధికారులు స్పందించి అసంపూర్తిగా మిగిలిపోయిన దేవాదుల కాల్వ ను పూర్తి చేసి రైతులకు సాగు నీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

## గ్రామంలో బెల్ట్ షాపుల మూసివేతకు పాలక వర్గం తీర్మానం

ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం మరిపడిగ గ్రామంలో అనధికారిక బెల్ట్ షాపులను మూసివేసేందుకు బుధవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవం తీర్మానం చేసి ఆమోదించడం జరిగింది. ఈ తీర్మానం ఈనెల 15 నుండే అమలు చేయడం జరుగుతుందని గ్రామ సర్పంచ్ గూడెపు కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిషేధం వలన ఊరి భవిష్యత్తు బాగుంటుందని, మరిపడిగ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలంటే ముందడుగుగా బెల్ట్ షాపులను నిషేధించాలని అన్నారు. మన ఊరు మన బాధ్యతగా మద్యం రహిత గ్రామమే నిజమైన అభివృద్ధి అని ఆయన తెలిపారు.